IndiaFirst
LIFE INSURANCE

**Publication: Vaartha** **Date: Thursday, 24th January, 2015**

**Edition: Visakhapatnam**

# ఇండియా ఫస్ట్‌లైఫ్‌కు

# విశాఖ నుంచి ఐదు బృందాలు ఎంపిక

డాబాగార్డెన్స్, జనవరి 23, ప్రభాతవార్త

ఇండియా ఫస్ట్‌లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ హ్యాపీ ఇండియా ప్రాజెక్టు కోసం దేశవ్యాప్తంగా మొదటిస్థానంలో ఉన్న విద్యార్థుల నుంచి 25 టాప్ జట్లను ఎంచుకున్నదని మార్కెట్ పరిస్థితుల్లో మార్పు తీసుకువచ్చే సామర్థ్యం గల వారిని ఎంపిక చేసుకోవడంలో సంస్థ యాజమాన్యం చాలా జాగ్రత్తలు తీసుకుందని ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మోహిత్ రోచ్లానీ అన్నారు. శుక్రవారం హోటల్ మేఘాలయలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 15 వేల మంది నసుంచి టాప్ 25 జట్లను ఎంచుకోగా, వాటిలో ఐదు బృందాలు విశాఖపట్నంకు చెందినవి అని వివరించారు. దీనిలో విశాఖ వ్యాలీ స్కూల్ నుంచి ట్వింకిల్ స్టార్స్, రామకృష్ణస్కూల్ నుంచి ఇండియన్ స్ప్రింగ్స్, బాలాజీ పబ్లిక్‌స్కూల్ నుంచి ఎర్త్ ఎంఎస్ఎం స్కూల్ నుంచి మైకా బృందాలు ఎంపికయ్యాయన్నారు. హ్యాపి ఇండియా ప్రాజెక్టు నిర్వహానకు 11-16 మధ్య వయస్కుల నుంచి 1042 ఆలోచనలు వచ్చాయన్నారు. విద్యారంగం, ఆరోగ్య, ఇంధన పొదుపు, భద్రత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులు మెరుగైన సలహాలు, సూచనలు చేశారన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రాబ్యాంక్ సౌజన్యంతో కెపిఎంజి ఇన్‌ఇండియా-ప్రాసెస్ ఎవాల్యుయేటర్స్, నాలెడ్జ్ పార్టనర్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయన్నారు. టాప్ 25 బృందాలకు రూ.50 వేల గ్రాంట్‌జారీ చేసినట్లు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ విడుదల చేసిందన్నారు. వారి ఆలోచనల అమలు దశలో కలల సాకారానికి కృషిచేయడానికి కృషిచేస్తారన్నారు. వివిధ దశల్లో ఈ బృందాల పనితీరును పలువురు పారిశ్రామిక వేత్తలు సామాజిక శాస్త్రవేత్తలు రచయితలు పర్యవేక్షిస్తారన్నారు. గత డిసెంబర్ నుంచి నామినేషన్లు ఆహ్వానించామన్నారు.వెయ్యి ఆలోచనలు వచ్చాయని దీనిలో 250 ఆలోచలను ఎంపిక చేసామన్నారు. దీనిలో 25 ఆలోచనలు విశాఖ నుంచి వచ్చాయన్నారు.ఎంపికైన అభ్యర్థులు మార్చి పదో తేదిన ముంబాయికి వెళ్ళి వారి ఆలోచనలను అక్కడ నిరూపిస్తారన్నారు.

A Joint Venture of
Bank of Baroda Legal & General Andhra Bank